జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | గురువారం 14 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 100 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# రోడ్డు ఎక్కుతోన్న రైతులు

దొడ్డు ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల కొర్రీలు

తీవ్రంగా వేధిస్తోన్న హామాలీలు,వాహనాల కొరత

వానాకాలం సీజన్ వస్తోన్న పూర్తికాని ధాన్యం సేకరణ

కామారెడ్డిలో 60శాతం, నిజామాబాద్‌లో 70శాతం కొనుగోళ్లు




నిజామాబాద్

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కల్లాల్లో ధాన్యం బస్తాలు కుప్పలు తెప్పలుగా దర్శనం ఇస్తున్నాయి. కొనుగోళ్లు వేగంగా జరగకపోవడంతో ఎటు చూసినా రోడ్లపై ధాన్యం సంచులే కనిపిస్తున్నాయి. వెరసి ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరగడం లేదు. అడుగడుగునా హమాలీల కొరత వేధిస్తోంది. కొనుగోళ్లు జరిపిన తర్వాత వాహనాలు అందుబాటులో లేకపోవడంతో కల్లాల్లో కన్నీళ్లు తప్పా రైతులకు సంతోషం దక్కడం లేదు.తెలంగాణ వార్తలు

సమన్వయ లేమి, పాలకుల నిర్లక్ష్యం వల్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అభాసుపాలవుతోంది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సన్నాహక సమావేశాలు తప్పా ఇన్‌ఛార్జ్ మంత్రి సీతక్క నేతృత్వంలో జరిగిన సమావేశాలే లేవు. ప్రభుత్వ సలహాదారులు ముగ్గురు ఉన్నప్పటికీ ఎవ్వరికీ రైతుల బాధలు పట్టడం లేదు. ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు చూసే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సలహాదారు షబ్బీర్ అలీలు కనీసం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా రైతుల ఆక్రంధనలు వెలుగు చూస్తున్నాయి. దొడ్డు ధాన్యం సేకరణ విషయంలో సందిగ్ధత ఏర్పడింది. రైస్ మిల్లర్లు దించుకునేందుకు ససేమిరా అంటుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. లోడింగ్, అన్‌లోడింగ్ విషయంలో లారీల డ్రైవర్లు దోపిడీకి పాల్పడుతున్నారు. వాహనాల కాంట్రాక్టర్ల ఆదేశాలతో ధాన్యం బస్తాకు రూ.5 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. అదనంగా డబ్బులిస్తామంటే కల్లాలకు లారీలు వస్తున్నాయని లేదంటే మొఖం చాటేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో కొనుగోళ్ల తీరు ఇదీ..

నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు 739 కేంద్రాలను ఏర్పా టు చేయగా ఇప్పటి వరకు 629 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోం ది. 33 మండలాల్లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఆధ్వర్యంలో కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 10న ధాన్యం కొనుగోళ్లు షురూ అయ్యాయి. 60 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని యంత్రాంగం భావించింది. ఇప్పుడు 45 రోజుల్లోనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించారు. మే 10వ తారీఖు నాటికి 5 లక్షల 10వేల మెట్రిక్ టన్నులు ధా న్యం కొనుగోళ్లు జరిగాయి. ప్రైవేటు వర్తకు లు ఇప్పటికే 2లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. కొనుగోలు కేంద్రాలకు 7లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన 1.75లక్షల మెట్రిక్ టన్ను లు సేకరించాల్సి ఉంది. ఇప్పటి వరకు 71శాతం మేర కొనుగోళ్లు జరిగినట్లుగా అధికారులు చెబుతున్నారు. రోజుకు 700 నుంచి 800 వాహనాల్లో ధాన్యం లోడింగ్ అవుతుండగా 500 వాహనాలు మాత్రమే అన్‌లోడింగ్ అవుతున్నాయి. దొడ్డు రకం ధాన్యాన్ని కేవలం బాయిల్డ్ మిల్లర్లకు మాత్రమే కేటాయిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.1075కోట్లు విలువ చేసే ధాన్యానికి చెల్లింపులు పూర్తి చేశారు.



# ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కంఠేశ్వర్, మే 13:** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రైస్ మిల్ యజమానులకు సూచించారు. ఖానాపూర్‌లోని పలు రైస్‌మిల్లులను ఆమె బుధవారం తనిఖీ చేశారు. లక్ష్మీ బాలాజీ రైస్‌మిల్, శ్రీ సిద్ధి రామేశ్వర ప్రైవేట్ లిమిటెడ్ మిల్లులను సందర్శించిన ఆమె.. మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుంచి ఎన్ని లారీల ధాన్యం పంపించారు..? దానిని దిగుమతి చేసుకున్నారా..? ఎంత పరిమాణంలో మిల్లింగ్ చేశారనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని ఆరా తీశారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి విషయంలో జాప్యానికి తావు లేకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, సివిల్ సప్లయి డీఎం ప్రవీణ్, రైస్‌మిల్లుల నిర్వాహకులు మోహన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

# ఎనిమిది రోజుల్లో ధానాన్ని తరలించాలి

రైతు కష్టాన్ని మిల్లర్ల పాలు చేయనివ్వం.. మిల్లర్ల అదనపు కోతపై ఆగ్రహం

యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



**మోర్తాడ్, మే 13:** కలెక్టర్ మాట ఇచ్చిన ప్రకారం ఈ రోజు నుంచి ఎనిమిది రోజుల్లోగా ధాన్యం సేకరణ పూర్తి చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలం కోనాసముందర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, కల్లాల వద్ద రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అక్కడి నుంచే అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోనాసముందర్ కేంద్రంలో ధాన్యం నిల్వలు పెరిగి పోతున్నాయని, ప్రస్తుతం వస్తున్న రెండు లారీలు సరిపోవన్నారు. వానాకాలం సమీపిస్తున్న తరుణంలో ధాన్యం తడవకుండా ఉండాలంటే లారీల సంఖ్యను పెంచి, కలెక్టర్ ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం సేకరణ పూర్తి చేయాలని సూచించారు. నిజామాబాద్‌లోని భువనేశ్వర్ రైస్ మిల్ వారు సంచికి 43 కిలోల చొప్పున అడుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. రైతుల కష్టాన్ని మిల్లర్ల పాలు చేయనివ్వమని, ధాన్యం సేకరణ విషయంలో మిల్లర్లు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంచికి 41.5 కిలోల చొప్పున మాత్రమే ధాన్యం తీసుకోవాలని స్పష్టం చేశారు. బషీరాబాద్ కేంద్రంలో ఇప్పటివరకు కేవలం 20 శాతం ధాన్యం మాత్రమే లిఫ్ట్ అయ్యిందని, మిగిలిన 80 శాతం ఇంకా కల్లాల్లోనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బషీరాబాద్‌లో కూడా లారీల సంఖ్యను పెంచాలని, ధాన్యం లారీలకు ఆటంకం కలగకుండా చూడాలని, అవసరమైతే మట్టి లేదా పెండ తరలించే వాహనాలను కూడా ధాన్యం రవాణాకే వాడాలని సూచించారు. ట్రాన్స్‌పోర్టర్ల నిర్లక్ష్యంపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. రైతులు పండించిన ప్రతి గింజనూ తరుగు లేకుండా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలని, వర్షాల ముప్పు పొంచి ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన ధాన్యం తరలింపు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు ప్రకటన విడుదల



**సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందగోరు విద్యార్థులు ఈనెల 13 మే 2026 నుంచి 25 మే 2026 వరకు ˆస్త్రఎం. ˆవశ్రీఖఅస్త్రుఖు .స్త్రశీజ. ఱఅ అనే వెబ్సైట్ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలన్నారు. సదాశివనగర్ ఆదర్శ కళాశాలలో అడ్మిషన్ చేసుకునే విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో ఎంపీసీ ,బైపిసి, సిఈసి మరియు ఏసీఈ గ్రూపుల అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి గ్రూపులో 40 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నవి అప్లికేషన్ చేసుకునే విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతిలో వచ్చిన మార్కుల మరియు రిజర్వేషన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదర్శ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం




**నాగిరెడ్డిపేట్,మే13(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ఆదర్శ కళాశాల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీతో పాటు గతంలో ఉన్న ఎంఈసీ స్థానంలో కొత్తగా ఏసీఈ కోర్సును ప్రవేశపెట్టారని,ప్రతి గ్రూపుకు 40 సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని,ఈ నెల 13 నుంచి 25 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని. పదో తరగతిలో వచ్చిన మార్కులు, రిజర్వేషన్లు, రోస్టర్ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.కావున మండలంలోని వివిధ గ్రామాల్లోని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే 100 మంది విద్యార్థినులకు వసతి సౌకర్యం కలదని ఆయన పేర్కొన్నారు.

# పదో తరగతిలో 572 మార్కులు సాధించిన ప్రవీణ్కు సన్మానం



పిస్కాల్ గుట్ట తాండలో అభినందనల వెల్లువ

**గాంధారి, మే 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పిస్కాల్ గుట్ట తాండకు చెందిన బాదవత్ రాజు కుమారుడు ప్రవీణ్ పదో తరగతి పరీక్షల్లో 572 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చాడు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాదవత్ రేన బాయి-రాములు ప్రవీణ్ను శాలువాతో సన్మానించి అభినందించారు.చదువులో కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని, గ్రామ విద్యార్థులకు ప్రవీణ్ ఆదర్శంగా నిలిచాడని సర్పంచ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేందర్, కార్బరి రవీందర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి శ్రీ, రమేష్, మాజీ వార్డు సభ్యుడు రాజు, మోతిలాల్, పోలీస్ బంతిలాల్, లైన్మెన్ సంతోష్, సత్యం, మహేందర్తో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మద్నూర్ మండలం లోని అంతాపూర్ గ్రామంలో ఎండుతున్న చెట్లు... నిర్లక్ష్యంలో పంచాయతీ కార్యదర్శి



**(ప్రజాజ్యోతి) బిచ్కుంద 13 మే,** మందు బాబులకు,ఆకతాయులకు అడ్డగా పల్లె ప్రకృతి వనం. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ ఉన్నారా..? లేరా పంచాయతీ కార్యదర్శి నవీన్ కి అడిగితే సక్రమంగా విధులు నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరగా ఇష్ట రీతిన గ్రామ ప్రజలతో మాట్లాడటం సిగ్గు సిగ్గు... అధికారులు గ్రహించి వెంటనే పంచాయతీ కార్యదర్శి నవీన్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు...పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. పల్లె ప్రకృతి వనాల్లో పండ్లు, పూల మొక్కలే కాకుండా రకరకాల చెట్లను పెంచి వాటిని గ్రామాల్లో ఇంటింటికి సరఫరా చేసి పల్లెలను ప్రకృతి వనాలుగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకుంది. క్షేత్రస్థాయిలో నేడు అవి అధ్వానంగా మారాయి. వాటిని పట్టించుక పోవడంతో నీటి కోసం తహ .. తహ లాడుతూ ఆ చెట్లు ఎండుతున్నాయి. ఎండుతున్న చెట్లను చూస్తుంటే గ్రామంలో ఆ పంచాయితీ కార్యదర్శి ఉన్నాడా..? లేడా..? ఉంటే ఏ ఒక్కరోజైనా అటుపక్క రావటం లేదా..? వస్తే ఎండుతున్న చెట్లు ఆయనకు కనిపించడం లేదా..?అనే సందేహం వ్యక్తం అవుతుంది. మద్నూర్ మండలంలోని అంతాపూర్ గ్రామ పల్లె ప్రకృతి వనం నేడు అధ్వానంగా మారింది ప్రకృతి వనంలో ఎక్కడ చూసిన పిచ్చి మొక్కలు, దర్శనమిస్తున్నాయి. నీరు లేక చెట్లు ఎందుతున్నాయి.గత ప్రభుత్వం చెట్లకు నీటిని అందించడానికి ట్రాక్టర్లు సరఫరా చేస్తే వారు మాత్రం చెట్ల పై ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అంతాపూర్ గ్రామం లో ఎండుతున్న మొక్కలకు నీటిని సరఫరా చేయాలని అంతాపూర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రారంభమైన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు..

-ఇద్దరు విద్యార్థుల గైర్హాజరు



**సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి.దీంతో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రథమ సంవత్సర 2:30 నుంచి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు మొదటి రోజున 47 మంది విద్యార్థులకు గాను 46 మంది పరీక్షకు హాజరు కాగా 01 గైర్హాజరయ్యారు ద్వితీయ సంవత్సరం పరీక్షకు 15 మంది విద్యార్థులకు గానూ 14 మంది హాజరవుగా 01 గైహాజరయారు సంస్కృతి 02 మందికి గాను 02 హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్. తెలిపారు.మొదటి రోజు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులతో ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను గేటు బయటనే చెకింగ్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు.

# తిప్పారం తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం



**గాంధారి, మే 13(ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని తిప్పారం తండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మంజ దేవిసింగ్, మంజ రాంచంద్ కుటుంబాలు నూతన గృహాల్లోకి అడుగుపెట్టగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగారాం నాయక్, ఉప సర్పంచ్ మంజ గోపాల్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతోందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బిషన్ నాయక్, రతిరాం నాయక్తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన పి ఏ సి ఎస్ చైర్మన్ సాయికుమార్



**గాంధారి, మే 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ గ్రామంలో బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గాంధారి మండల సహకార సంఘం అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను రైతులకు కొనుగోలు కేంద్రాల ద్వారా అందజేస్తామని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని సూచించారు.కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి పంటను తీసుకురావాలని కోరారు.కొత్తగా కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు.ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ ఉదల్ సింగ్,వ్యవసాయ అధికారి రాజా లింగం,స్థానిక డైరెక్టర్ లు,సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రద్దుకు కేంద్రమే బాధ్యత వహించాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 13** నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఓక ప్రకటనలో బుధవారం తెలిపారు నీట్ (చీజుజు-ఖ+) 2026 పరీక్ష ప్రశ్నపత్రం రాజస్తాన్ లో లీకేజీ నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం, తిరిగి నిర్వహించడం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ)ల వైఫల్యమేనని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని, దీనికి కేంద్రమే బాధ్యత వహించాలన్నారు.ఏటా జరిగే పేపర్ లీకులు, అక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల కష్టం వృధా అవుతుందన్నారు.మళ్లీ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, కౌన్సెలింగ్ మరియు అడ్మిషన్లు ఆలస్యం కానున్నాయని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ అకాడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్రం చొరవ చూపాలన్నారు నీట్ పరీక్ష నిర్వహణలో చీూ బాధ్యతారహితంగా వ్యవహరించిందని, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.


# బోధన్ ట్రాఫిక్ క్రైమ్ సైబర్ నేరాలపై చిత్రాల ద్వారా అవగాహన.




**ప్రజా జ్యోతి బోధన్. మే.13...** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రహరి గోడ పై ట్రాఫిక్ నియమ నిబంధనలను అవగాహన కలిగించే ట్రాఫిక్ విషయాలపై అవగాహన కలిగించే చిత్రాలను గోడ పై గీయించారు విచిత్రాలను అవార్డు గ్రహీత సమీర్ రూపొందించినరు సైబర్ క్రైమ్ డ్రగ్స్ చేంజ్ స్నాచింగ్ రోడ్డు భద్రత ట్రాఫిక్ విషయాలపై ప్రజలకు తెలియజేసే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు సి. ఐ వెంకటనారాయణ తెలిపారు

# భక్తి పారవశ్యంలో రాజరాజేశ్వర స్వామి యంత్ర ప్రతిష్ఠాపన





**సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రతిష్ఠాపన ఐదు రోజుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 10:30 నిమిషాల కు యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠాపన, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఆలయంలో ఉదయం 9:30 నిమిషాలకు పార్వతి- రాజరాజేశ్వర స్వామి కల్యాణోత్సవం వైదిక నిర్వాహకులు పాలోజ్జుల శ్రీనివాస్ శర్మ. ఆధ్వర్యంలో నిర్వహించరు. గ్రామంలో వాడవాడన విగ్రహాల ఊరేగింపు నిర్వహించరు. అనంతరం విద్యార్థుల సంప్రదాయ నృత్య కార్యక్రమలు భక్తులను ఆకర్షింప చేశాయి. ఈ నెల 15న ఉదయం గంగ మాతకు బోనాల సమర్పణ, తెప్పోత్సవం, సాయంత్రం గ్రామ దేవతలకు ( అమ్మ వార్ల )కు బోనాల సమర్పణ నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సాహ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పిఎంపి క్లినిక్ లపై ఆకస్మిక తనిఖీలు






ఆకస్మిక తనిఖీలను చేపట్టిన డా. అస్మాఅఫ్షీన్

**సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో పి హెచ్ సి పరిధిలో వివిధ గ్రామాలలో ఆర్.ఎం.పి,పిఎంపి క్లినిక్ లపై డాక్టర్ అస్మాఅప్సిన్. ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డాక్టర్ మాట్లాడుతూ తనిఖీల సందర్భంగా ఆర్.ఎం.పి,ఈఎంపీ ప్రథమ చికిత్సకు మించి వైద్యం చేయరాదు అధిక మోతాదులో యాంటీ బయోటిక్స్ ఐవి సెలైన్ , స్టెరాయిడ్స్ మరియు ఇతర అత్యవసరల మందులను అనుమతులు లేకుండా ఉపయోగించరాదని సూచించారు. ఎవరైనా క్లినిక్ లో అధిక మోతాదులో ఐదు యాంటీబయోటిక్స్ వినియోగం లేదా అనధికారిక వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుంది క్లినిక్ లను సీజ్ చేయబడుతుంది అనీ హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను అటికట్టడం మరియు ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా తనిఖీలు జిల్లా కలెక్టర్,డిఎంహెచ్వో ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీలలో సదాశివనగర్ పి హెచ్ సి వైద్య సిబ్బంది డాక్టర్ తో పాటు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో ప్రారంభమైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు



గాంధారి, మే 13 (ప్రజాజ్యోతి) రైతులు పండించిన మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు గాంధారి మండలంలో ప్రారంభమయ్యాయి. బుధవారం మండలంలోని మతు సంగం, పోతంగల్ కలాన్, నేరల్ గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి రాజాలింగం తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు రైతుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీఓ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, సీఈఓతో పాటు స్థానిక సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, ప్యాక్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.ప్రస్తుత 2026 సీజన్కు తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న పంటకు క్వింటాలుకు ?2,400 మద్దతు ధర నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, తేమ శాతం తగ్గించి పంటను తీసుకురావాలని రైతులకు అధికారులు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. సందర్శించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియను ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాలని తెలిపారు. కేంద్రంలో తాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న నాణ్యత ప్రమాణాలను పరిశీలించి తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు అనంతరం లిఫ్టింగ్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి డీఎం మార్క్‌ఫెడ్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తూ రవాణా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 5 వేల క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించడం జరిగిందని మిగిలిన స్టాక్‌ను వచ్చే 10 రోజుల్లో పూర్తి స్థాయిలో తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మొక్కజొన్న తూర్పార పట్టే విధానాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు, తూర్పార పట్టడం మరియు రవాణా ప్రక్రియలు సమన్వయంతో కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గిరి. మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్. కోపరేటివ్ మార్కెట్ అధికారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్. గ్రామ సర్పంచ్. మండల స్థాయి అధికారులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహణ







కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పట్టణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధి, విద్యా పురోగతిపై ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి-శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోదావరి స్వామి, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) రాజు, మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ) యెల్లయ్య పాల్గొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, జానపద కళారూపాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అతిథులు అభినందించారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, గ్రామాలు మరియు పట్టణాల సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బక్రీద్ పండుగ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై డీజీపీ సి.వి. ఆనంద్, వీడియో కాన్ఫరెన్స్

## జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరైన యం.రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి)** పోలీసు అధికారులు చెక్‌పోస్టులు, సోషల్ మీడియాలో ప్రత్యేక నిఘా శాంతిభద్రతలపై జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు

బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనరేట్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాల పరిధిలో తీసుకోవాల్సిన చర్యల గురించి సలహాలు, సూచనలు అందించారు. రాష్ట్ర సరిహద్దులు, చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, పశువుల రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో 24 గంటల నిఘా కొనసాగించాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. అలాగే గోవుల రవాణా పేరుతో కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని స్పష్టం చేశారు.

సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులు పెట్టే వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. ప్రార్థనా స్థలాలు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా పోలీసు కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ విక్టర్, వెటర్నరీ అధికారులు, రెవెన్యూ అధికారులతో హాజరైన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా అంతర్‌జిల్లా సరిహద్దుల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా అంతటా మత పెద్దలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పండుగను ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి జరుపుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎస్పీ రెవెన్యూ అధికారులు, వెటర్నరీ అధికారులతో కలిసి జిల్లా పోలీసు అధికారులతో సమావేశమై అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రార్థనా స్థలాలు, ప్రధాన కూడళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గోవుల అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగించాలని, చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని తెలిపారు. ప్రజలు పరస్పర సామరస్యంతో, సోదరభావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నర్సింహారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, వెటర్నరీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

-జిల్లాలో ఒకే రోజు 52 మందికి కోర్టు శిక్షలు

ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్ష, ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.65,800 జరిమానా విధింపు

జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,











**కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వాహనదారులు పట్టుబడ్డారు. దవీరిలో 52 మందిని బుధవారం పోలీసులు కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది. ఏడు గురుకీ రెండు రోజుల జైలు శిక్ష, ముగ్గురు కి ఒక రోజు జైలు శిక్ష విధించగా, మిగిలిన వారికి కలిపి మొత్తం రూ.65,800 జరిమానా విధించడం జరిగింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి మరియు ఇటువంటి బాధ్యతారాహిత్యపు పనులను అరికట్టడానికి పోలీస్ శాఖ ఈ కఠిన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, తోటి ప్రయాణికుల మరియు పాదచారుల ప్రాణాలను సైతం ప్రమాదంలో పెట్టడమేనని తీవ్రంగా హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేసుకోవద్దని ఆయన వాహనదారులకు సూచించారు. ఒక వ్యక్తి చేసే ఈ చిన్న పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "మీ భద్రతే మా లక్ష్యం" అని పేర్కొన్న ఎస్పీ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# వీధి కుక్కల నిర్వహణపై కమిటీ సమావేశం నిర్వహణ



**కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో వీధి కుక్కల (స్ట్రే డాగ్స్) నిర్వహణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కార్యనిర్వాహణాధికారి జిల్లా పరిషత్, జిల్లా వెటర్నరీ మరియు పశు సంవర్ధక శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీలు మరియు మున్సిపల్ పరిధిలో ఉన్న వీధి కుక్కలను గుర్తించి, వాటిని ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్‌కు తరలించి స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల సంఖ్య నియంత్రణతో పాటు ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు ఎటువంటి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, పాఠశాల విద్యార్థులకు వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. స్కూల్ చిన్నారుల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం కామారెడ్డిలో ఉన్న ఏబీసీ సెంటర్‌తో పాటు అదనంగా మరో రెండు ఏబీసీ సెంటర్ల ఏర్పాటు కోసం తగిన స్థలం, భవనాల గుర్తింపునకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న విధానాల ప్రకారం వీధి కుక్కల నిర్వహణ, నియంత్రణకు అవసరమైన చర్యలు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్ పరిశీలన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్





**రామారెడ్డి మే 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద-2 గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ప్యాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శిబచి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి వచ్చే 4 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.

లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ సురేందర్, డిఎం శ్రీకాంత్, ప్రత్యేక అధికారులు, మండల తాసిల్దార్ ఉమాలత, ఆర్ఐ రవికాంత్, ఎంఈఓ, ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, గ్రామ పాలకవర్గం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మతుసంగంలో జనాభా గణన కార్యక్రమం



పాల్గొన్న తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీఓ రాజేశ్వర్

గాంధారి, మే 13 (ప్రజాజ్యోతి) గాంధారి మండల పరిధిలోని మతుసంగం గ్రామంలో బుధవారం జనాభా గణన (సెన్సస్) కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సేకరించే కార్యక్రమాన్ని అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాభివృద్ధి ప్రణాళికలు మరియు ప్రజల అవసరాలను గుర్తించడంలో జనాభా గణన కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఎటువంటి సంకోచం లేకుండా ఖచ్చితమైన వివరాలను అందించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ మాదోజీ వందన-బల్వంత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, జీపీఓ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిప్పారంలో ఘనంగా ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్- ప్రమోద బాయి-మాధవరావు



**గాంధారి, మే 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ పథకం కింద నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎంకని గంగమణి-సాయిలు దంపతులు తమ కొత్త ఇంటిలో గృహప్రవేశం నిర్వహించుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సోలంకి ప్రమోద బాయి-మాధవరావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదల సొంతింటి కల సాకారం కావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బీసా గణేష్, ఉప సర్పంచ్ శ్రావణ్, సొసైటీ డైరెక్టర్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు బెజగం సంతోష్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కూడా హాజరయ్యారు. నూతన గృహాన్ని నిర్మించుకున్న గంగమణి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..

# బస్తాకు ఒక రూపాయి చెల్లించాలి కథనంపై స్పందన

- స్పందించిన జిల్లా యంత్రాంగం
- లారీ యాజమాన్యంతో సమన్వయం
- బస్తాకు రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదు
- చివరి గింజల వరకు కొనుగోలు చేస్తాము
- యధావిధిగా లారీలు సప్లై




**రామారెడ్డి మే 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి ఐకెపి కొనుగోలు సెంటర్ పై మంగళవారం వచ్చిన వార్త కథనానికి స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం, కొనుగోలు సెంటర్ ను బుధవారం సందర్శించి రైతులకు జరుగుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అదేవిధంగా తూకం వేసిన ధాన్యం బస్తాలను రైస్ మిల్లుకు తరలించే విధంగా తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. తదుపరి రైతులు అదనంగా బస్సు స్టాకు ఒక రూపాయి చల్లనించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇకనుండి రైతులు యధావిధిగా కొనుగోలు సెంటర్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఐకెపి సిబ్బందితో మాట్లాడుతూ రైతులు అధైర్య పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించే విధంగా జాగ్రత్త పడాలని, ట్యాబ్ ఎంట్రీ స్పష్టంగా ఎప్పటికప్పుడు నిర్వహించాలని, గన్ని బ్యాగుల కొడతా లేకుండా లారీల ట్రాన్స్పోర్ట్ ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవి ఎండలు సమీపిస్తున్న దృశ్య రైతులకు సదుపాయాలు చేకూర్చాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, రైతులతో మాట్లాడుతూ లారీలు వచ్చి ధన్యాన్ని రైస్ మిల్లుకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని రైతులందరు సహకరించాలని తెలపడం జరిగింది. ఏ ఒక్క రైతు కూడా లారీ డ్రైవర్ కు బస్తాకు ఒక రూపాయి ఇవ్వకూడదని రైతులకు తెలపడం జరిగింది.రైతులు ఎవరు కూడా అదైర్యా పడద్దు అని అన్నారు. తదుపరి లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని శ్రీరామ్ సెట్ తో లారీల గురించి మాట్లాడడం జరిగింది. ఉన్నత అధికారులు మాట్లాడుతూ సిసి అబ్బ లింగం బాధ్యతాయుతంగా శాంతియుతంగా సమయస్ఫూర్తితో సెంటర్ లో చాలా ఇబ్బందులు ఉన్నా కూడా హమాలీల కొరత రైతుల బాధలు తెలుసుకుని సమయస్ఫూర్తితో కొంత మంది బిహారి హమాలీలతో అయినా ఈ యొక్క సెంటర్ లో పనిచేయించి, మిగతా బిహారి కూలీలను కూడా తీసుకురావడం జరిగింది.

అదేవిదంగా లోకల్ రైతులను వారి వరి ధాన్యాన్ని తూకం వేయించి ధాన్యాన్ని మిల్లు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం సాయిలు , ఐకెపి ఎపిఎం పద్మావతి, సీసీ కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ అబ్బ లింగం, రాజు, వివో అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి సునీత, రైతులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన క్యాసంపల్లి తండా గ్రామ సర్పంచ్

- భూక్య శ్రీనివాస్
- పెళ్లికూతురు భూక్య నందినికి "మొదటి హామీ" అందజేసి మానవత్వం చాటిన భూక్య శ్రీనివాస్
- "ప్రజల కష్టాల్లో ముందుండే నాయకుడే నిజమైన ప్రజాప్రతినిధి" అంటూ గ్రామ ప్రజల ప్రశంసలు



**కామారెడ్డి రూరల్ మే 13 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంటూ పేద కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన పెంట్యా కుటుంబంలో పెళ్లి సందడి నెలకొన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు వారిని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ వెంటనే స్పందించి పెళ్లికూతురు భూక్య నందినికి "మొదటి హామీ" అందజేసి కుటుంబానికి ధైర్యం నింపారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండే సర్పంచ్ భూక్య శ్రీనివాస్, పేదల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ వారికి తోడ్పాటునందించడం విశేషమని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు. పెళ్లి వంటి శుభకార్యంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించడం ద్వారా గ్రామంలో మానవత్వం ఇంకా బతికే ఉందని ఆయన నిరూపించారని పలువురు అభిప్రాయపడ్డారు. పెళ్లికూతురు భూక్య నందిని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్, "పేదరికం ఎవరి ఆనందాన్ని ఆపకూడదు. గ్రామ ప్రజలందరం ఒక కుటుంబంలా ఉండాలి. ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు తోడుగా నిలవడం మన బాధ్యత" అని పేర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన మాటలు కుటుంబ సభ్యులకు మరింత ధైర్యాన్నిచ్చాయని గ్రామ మహిళలు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే భూక్య శ్రీనివాస్ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు, రహదారుల అభివృద్ధి, పేదలకు సాయం వంటి అనేక అంశాల్లో చురుగ్గా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని గ్రామ యువకులు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ఈరోజుల్లో పదవిలో ఉన్న చాలా మంది ప్రజలకు దూరంగా ఉంటుంటే, భూక్య శ్రీనివాస్ మాత్రం ప్రతి ఇంటి మనిషిలా ఉంటున్నారు. ఎవరికైనా కష్టం వస్తే ముందుగా స్పందించేది ఆయనే" అని ప్రశంసించారు. పేద కుటుంబానికి సాయం చేయడం ద్వారా ఆయన మంచి మనసు మరోసారి వెలుగులోకి వచ్చిందన్నారు. పెళ్లికూతురు భూక్య నందిని కుటుంబ సభ్యులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, "మా పరిస్థితిని అర్థం చేసుకుని మా ఇంటికి వచ్చి ధైర్యం చెప్పడం మా కుటుంబానికి ఎంతో బలాన్నిచ్చింది. ఇలాంటి నాయకులు ఉండడం మా అదృష్టం" అని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ సేవలు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

## ఈరోజు బోధన్ విద్యాశాఖ అధికారి గారి ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు..




**ప్రజా జ్యోతి బోధన్. మే. 13..** బోధన్ పట్టణంలోని ల్యాండ్స్ క్లబ్లో విద్యా వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగ మండలాల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచులు కౌన్సిలర్లు అందరూ హాజరై విద్యా వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ వర్క్ అందరు పాల్గొని గ్రామాలలో ఉన్న సర్పంచులు తన వంతు బాధ్యత తీసుకొని గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఈ వంతు బాధ్యత తీసుకొని మాకు సపోర్ట్ చేయాలని ప్రైవేటు విద్యా సంస్థలకు పంపకూడదని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ షూస్ మరియు బిఈడి డి ఈ డి చేసిన ఉపాధ్యాయుల ద్వారా ఎడ్యుకేషన్ నడుస్తుంది కాబట్టి దయచేసి గ్రామంలో ఉన్న సర్పంచులు గాని పట్టణంలో ఉన్న కౌన్సిలర్లు గాని ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపే విధంగా తల్లిదండ్రులకు మచ్చ చెప్పాలని ఒక్కొక్కరు తమ వంతు బాధ్యతగా తీసుకొని మా ఉపాధ్యాయ బృందానికి సపోర్ట్ చేస్తారని విద్యశాఖ అధికారులు మండల పరిషత్ అధికారులు. లింగయ్య అన్నారు అలాగే సమ్మర్ క్యాంప్ బోధన్ కళాశాలలో నిర్వహిస్తుంది ఈ సమ్మర్ క్యాంప్ కి మన ప్రభుత్వం ఒక్క కోటి 66 లక్షల. 50వేల రూపాయలను ఖర్చు చేస్తుంది విద్యార్థులందరూ బాగా చదివి పాస్ కావాలని విద్యాశాఖ అధికారి లింగయ్య అన్నారు విద్యా వారోత్సవాల.కార్యక్రమనీ కి ముఖ్యఅతిథిగా బోధన్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ బోధన్ ఎంపీడీవో కిషోర్ కుమార్ వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వచ్చిన గ్రామ సర్పంచులకు కౌన్సిలర్లకు ఉపాధ్యాయులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

## విద్య వారోత్సవాల సందర్భంగా ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలన చేసిన మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ ఇలియాస్ అలీ.



**ప్రజా జ్యోతి బోధన్ మే. 13..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ లో ఈరోజు విద్యాశాఖ అధికారి లింగయ్య గారిఆధ్వర్యంలో విద్య వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ల వర్క్ షాప్ ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ మండలాల విద్య శాఖ అధికారులు అలాగే బోధన్ ఎండిఓ కిషోర్ కుమార్ ఉపాధ్యాయులు గ్రామ సర్పంచులు కౌన్సిలర్లు వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్ అందరూ హాజరయ్యారు ప్రతి గ్రామంలో సర్పంచ్ తన వంతు బాధ్యతగా బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య ఉందని అక్కడికి పిల్లలు వెళ్తున్నారు అలా వెళ్ళనీయకుండా గ్రామ సర్పంచ్ తన వంతు బాధ్యతగా ఉపాధ్యాయులకు సపోర్ట్ చేస్తే గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాల లో చేర్పిస్తే యూనిఫామ్స్ షూస్ ఫుడ్ టెస్ట్ బుక్స్ అన్ని ప్రభుత్వమే భరిస్తుంది ప్రభుత్వ పాఠశాలలో బీఈడీ చేసిన టీచర్లు ఉంటారు కాబట్టి విద్యార్థులు తమ గ్రామాన్ని దాటి వెళ్ళకూడదని ఉద్దేశంతో ఈ విద్య వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించామని ఎంఈఓ అన్నారు

## రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి)** రైతులు ఆరుగాలలు కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేస్తామని మాటలు చెప్పున్న ఆచరణలో అమలు కాకపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారని బారాస నాయకుల ఆరోపించారు. సదాశివనగర్ మండలంలో ఆయా గ్రామాల్లో వరి ధాన్యాన్ని కాంటలు చేసి నెల రోజులు గడుస్తున్నా లారీలు రాకపోవడంతో ధాన్యాన్ని తరలించక ఓడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని బారస సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు. ఆరోపించారు. రైతుల విన్నపం మేరకు బుధవారం బొంపల్లి సదాశివనగర్ తో పాటు పలుగ్రామాల్లో పర్యటించారు కొనుగోలు చేస్తామని కొబ్బరి కాయలు కొట్టి రైతుల నా ఆనంద పరచడం తప్ప రూపంలో చేసింది లేదు కాంటల్ చేసి రోజుల తరబడి అక్కడే ఉంచడం వల్ల రైస్ మిల్లర్ రైతులకు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు 20 నుంచి 30 రోజుల వరకు ధాన్యం తరలించకపోవడంతో ఎండలకు తూకంలో తేడాలు వచ్చి రైస్ మిల్లర్ అధికారులు 5 నుంచి 6 కిలోలు తరుగు తీస్తామని రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం దాన్యం కొంటామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న వాస్తవ రూపంలో ఆచరణ సాధ్యం కాకపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు బొంపల్లి గ్రామంలో ఈపిరిశెట్టి భాస్కర్ అనే రైతు వరి ధాన్యం కాంటలుచేసి 25 రోజుల అయినప్పటికీ ఇంతవరకు ధాన్యం తరలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు మరో నలుగురు రైతులకు కూడా తూకం వేశారని తరలించడం మర్చిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు మన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని వెంటనే తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ జెడ్పిటిసి వెంట సర్పంచ్ గైని శ్రీనివాస్. ఉప సర్పంచ్ దానే రాజయ్య. మాజీ ఎంపీపీ రమేష్. సత్యనారాయణ. చంద్రం. ప్రశాంత్. జీవన్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్‌లో 98.5% ఉత్తీర్ణత





స్టేట్ టాపర్‌గా లకావత్ సంతోష్

**గాంధారి, మే 13(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సీబీఎస్సీ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటరు . ఈ ఏడాది నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల 98.5 శాతం ఉత్తీర్ణత సాధించింది.మొత్తం 71 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 70 మంది ఉత్తీర్ణులయ్యారు. కామర్స్, ఎంపీసీ విభాగాల్లో 100 శాతం ఫలితాలు నమోదు కాగా, బైపీసీలో 94.44 శాతం ఉత్తీర్ణత నమోదైంది.బైపీసీ విద్యార్థి లకావత్ సంతోష్ తెలంగాణలోని 23 ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో స్టేట్ టాపర్‌గా నిలిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించరు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

## కౌలాస్ నాలా గేట్ల మరమ్మత్తులు.. దిగువ ప్రాంత ప్రజలు జాగ్రత్త!



**(ప్రజాజ్యోతి )బిచ్కుంద ప్రతినిధి 13 మే** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ నాలా ప్రాజెక్ట్ స్పిల్ వే గేట్ల మరమ్మత్తుల నిమిత్తం రేపు మధ్యాహ్నం నుంచి నీటిని విడుదల చేయనున్నారు. జుక్కల్ మండలం కౌ లాస్ నాల ప్రాజెక్ట్ స్పిల్ వే గేట్ల మరమ్మత్తు పనుల నిమిత్తం రేపు (గురువారం ) మధ్యాహ్నం 1 గంటకు స్పిల్ వే గేట్ల ద్వార 100 క్యూసెక్కుల నీటిని కౌ లాస్ వాగులోకి విడుదల చేయనున్నట్లు ప్రాజెక్ట్ ఎ ఇ అశ్వినీ ఒక ప్రకటన లో తెలిపారు. మూడు రోజుల పాటు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఆ తర్వాత అవసరమైన మేరకు 150 నుండి 200 క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. నీటి విడుదల సందర్భంగా నీటి ప్రవాహ ప్రాంతాలలో ఈత కొట్టడం, స్నానాలు చేసేందుకు గాను వెళ్లకూడదని సూచనలు చేశారు. నీటి ప్రవాహ ప్రాంతాలలో వాహనాలను ధరించరాదని, లోతట్టు ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు సమాచారం అందించి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం..




**రుద్రూర్, మే 13 (ప్రజా జ్యోతి ) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజానాయకుడు రైతు బాంధవులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ కృషి వల్ల రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిస్సార్, నాయకులు మాజీ జడ్పిటీసి నారోజి గంగారాం, పత్తి రాము, దిశ కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు పార్వతి ప్రవీణ్, షేక్ ఖాదర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం పార్టీలో మోడీ చిచ్చు

హైదరాబాద్

మూడోసారి దేశ ప్రధానిగా అధికారం చేపట్టిన తరువాత తొలిసారి హైదరాద్ పర్యటనకలో మోదీ వ్యవహరించిన తీరు తెలంగాణ పొలిటికల్ సర్కిల్ లో పెను దుమారం రేపుతోంది. హైదరాబాద్ లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మోదీ, అదే సభలో మోదీ ప్రక్కనే కూర్చున్న రేవంత్ రెడ్డితో జోకులు, నవ్వులూ చర్చనీయాంశంగా మారాయి. ఒకరినొకరు నవ్వుతూ పలుకరించుకున్న విధానం, పొలిటికల్ షెటర్లతో రేవంత్ ను మోదీ నవ్వించిన తీరు చూస్తున్నవారంతా ఆశ్చర్యపోయారు.రేవంత్ తో ప్రధాని మోదీ ఇంత సన్నిహితంగా మాట్లాడుతున్నారేంటి, ఓ ప్రధాన ప్రతిపక్ష పార్టీ సీఎంతో ఈ పంచ్ లు, నవ్వులేంటంటూ కమలం నేతలు సైతం షాకయ్యారట. మోదీ ఏం చేసినా ఓ లెక్కుంటుంది. అంత తమాషాగా ఏదోకటి మాట్లాడే వ్యక్తి కాదు నరేంద్రమోదీ. ఆచితూచి రాజకీయ విమర్శలు, వ్యూహాత్మక సంభాషణలతో ప్రత్యర్దులను కట్టిపడేయడంలో పొలిటికల్ మాస్టర్ నరేంద్ర మోదీ. అంతలా గంభీరంగా ఉండే మోదీ తాజా హైదరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితో సరదాగా మాట్లడుతూ సీఎంను దగ్గర చేసుకునే ప్రయత్నం చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గుజరాత్‌కు ఇచ్చిన నిధులు తెలంగాణకు సైతం ఇవ్వాంటూ వేదికపై మోదీని రేవంత్ రెడ్డి కోరితే, గుజరాత్ కు మించిన అభివృద్ధి కావాలంటే మాతో చేతులు కలపాలంటూ రేవంత్ ను ఆహ్వానించడం, మోదీ ఆఫర్ కు చేతులు జోడించి సీఎం రేవంత్ నవ్వుతున్న విధానం తెలంగాణ పొలిటికల్ సర్కిల్ లో హీట్ పుట్టిస్తున్నాయి.తెలంగాణలో ఇప్పుడున్న ప్రధాన పార్టీలలో మాస్ ఇమేజ్ ఉన్న నాయకులలో ముందు వరుసలో ఉన్నది సీఎం రేవంత్ రెడ్డి. రెండుసార్లు బీఆర్ఎస్ తిరుగులేని అధికారాన్ని సైతం తన మాస్ ఇమేజ్ తో దెబ్బకొట్టి, కాంగ్రెస్ లో చేరిన అతి తక్కువ కాలంలోనే సీఎం పదవి చేపట్టిన మాస్ పొలిటీషియన్ రేవంత్ రెడ్డి. కానీ ఇలా ఓ మాస్ ఇమేజ్ ఉన్న లీడర్ బీజేపీ లో లేరనే చెప్పొచ్చు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , ఈటెల ఇలా వీరితో బీజేపి ఇప్పటికే చేసిన ప్రయోగాలు అంతగా ఫలించలేదు. ఇన్నాళ్లు బీజేపీలో కాస్త మాస్ ఇమేజ్ ఉన్న బండి సంజయ్ ఇప్పుడు కొడుకు కేసుతో చిక్కుల్లో పడ్డారు. నేతల మధ్య ఈగోలే తెలంగాణలో కమలం కొంపముంచుతున్నాయనే అపవాదు ఉండనే ఉంది.ప్రత్యర్ధి పార్టీలో ఉన్న మాస్ నేతపై మోదీ కన్నేశారనే టాక్ వినిపిస్తోంది. వెస్ట్ బెంగాల్ లో అసాధ్యమనుకున్న బీజేపి గెలుపును సుసాధ్యం చేసి చూపించారు నరేంద్ర మోదీ. బీజేపి నెక్ట్స్ టార్గెట్ తెలంగాణలో అధికారం చేపట్టడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనైనా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకపోతే , క్యాడర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే ఇంకా ఎన్నాళ్లు వేరే పెళ్లికి మన డ్యాన్సులంటూ ఒకప్పటి సొంత పార్టీ నేతలే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. రేవంత్ ను ఇప్పటి నుండే దగ్గర చేసుకుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలతో రేవంత్ కు ప్రాధాన్యత తగ్గితే, అక్కడ లెక్కలు తేడా వస్తే కమలం గూటికి లాగేయొచ్చనే ఆలోచనలో మోదీ ఉన్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అందుకేనేమో రేవంత్ రెడ్డితో మోదీ ఈ సాన్నిహిత్యం అంటున్నారు పొలిటికల్ విశ్లేషకులు.ఇప్పుడున్న పరిస్దితిలో రేవంత్ కాంగ్రెస్ పార్టీని వీడరు. సీఎం పదవి వదులుకోరు. కానీ భవిష్యత్ లో కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైతే, తన కుర్చీకే ఎర్త్ పెట్టే పరిస్దితులు వస్తే, రేవంత్ కు ఉన్న సెకండ్ ఆప్షన్ బీజేపీ అనే ఆలోచనలో రేవంత్ ఉన్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాతో కలసి రండి రేవంత్ అంటూ మోదీ అన్నప్పుడు రేవంత్ నవ్వులు, స్పందించిన తీరు రేవంత్ కు సైతం మోదీపై ఉన్న అభిమానం బహిర్గతం చేస్తున్నాయి.తెలంగాణ కాంగ్రెస్ అంటే గ్రూపు రాజకీయాలకు పెట్టని కోట అనే అభిప్రాయలు ఉండనే ఉన్నాయి. సీనియర్లు, జూనియర్లు, సీఎం వర్గం, మరో వర్గం అంటూ వర్గాల కుమ్ములాటలు ఆరని చిచ్చులా నిత్యం రగులుతూనే ఉంటాయి. అయితే తాజాగా రేవంత్ రెడ్డిపై మోదీ చేసిన వ్యాఖ్యలు. మాతో కలిసి రమ్మంటూ, దగ్గరైన తీరు తెంగాణ కాంగ్రెస్ లో గుబులు పుట్టిస్తున్నాయి. మాస్ లీడర్ ఇమేజ్ ఉన్న రేవంత్ ను మోదీ లాగేస్తే మా పరిస్దితేంటనే అభద్రత కాంగ్రెస్ లో నెలకొనేందుకే మోదీ ఇలా మాట్లాడారనే వారు లేకపోలేదు. కావాలనే కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాల పెట్రోల్ లో మోదీ అగ్గి పెట్టారనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే రేవంత్ కు మోదీ కావాలనే దగ్గరైయ్యారనేవారు లేకపోలేదు.ఇదే అవకాశంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేక వర్గం మోదీ, రేవంత్ సాన్నిహిత్యాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఎదుట తమకు అనుకూలంగా వాడుకోవడం ద్వారా రేవంత్ ను టార్గెట్ చేస్తారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తానికి ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న సమేతను తాజాగా హైదరాబాద్ పర్యటనలో నిజం చేశారు మోదీ. సీఎం రేవంత్ ను నవ్వుతూ దగ్గర చేసుకోవడం ద్వారా అటు బీజేపీకి ఊపు, ఇటు కాంగ్రెస్ లో గుబులు పుట్టించారు.

## నమ్మిన బంటులకు దక్కనీ గుర్తింపు అధిష్టానం చూపు ఏ టువైపు. బోధన్ కాంగ్రెస్ పార్టీ..




**ప్రజా జ్యోతి బోధన్.మే. 13..** బోధన్ పదవుల పంపకంలో ను ప్రాధాన్యత గుర్తింపులోనూ బోధన్ కాంగ్రెస్ పార్టీలో పాత నీరు కొత్త ఉత్సాహం బుద్ధ సమన్వయం తప్పిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి పార్టీకి పట్టిన గ్రహణం వీడక ముందే గత రెండు ముద్ద శబ్దాలుగా జెండా మోసి ఎండకు ఎండి వానకు తడిచి పార్టీని గుండెల్లో పెట్టుకున్న వారికి ఇప్పుడు మౌనం తప్ప వేరే బహుమతి దక్కలేదని రాజకీయ విశ్లేషకులు విద్య వచ్చేస్తున్నారు కిందిస్థాయి ప్రజల నాడి తెలిసిన కార్యకర్తలు నేను తన గోడు ఎవరితో చెప్పుకోవాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బంది పడుతున్నారు పునాదులు పటిష్టంగా ఉంటే నీ భవనం నిలబడుతుంద కనీస సూత్రాన్ని అధిష్టానం పటిస్తుందా అనే అనుమానం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలుగుతుంది. కాంగ్రెస్ పార్టీకి కన్నీరు కార్యకర్తగా శ్రీరామరక్ష కాదని ఇలాగే నిర్లక్ష్యం కొనసాగితే భవిష్యత్తులో పార్టీకి ముందు ముందు కాగితాల కే పరిమితం అయ్యే అవకాశం ఉంది కాబట్టి మేధావులు హెచ్చరిస్తున్నారు అధికారం వచ్చాక కూడా పదవులు దక్కకపోవడంతో పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం ఏర్పడుతుంది. క్యాబినెట్లో మంత్రి పదవి ఎవరికి సీనియర్ నాయకులకు జూనియర్ నాయకులకు ఆందోళన మొదలైంది

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్ బాలయ్య



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ )** మే. 13 ఇందల్వాయి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో బాలయ్య విస్తృతంగా సందర్శించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గన్నారం వెంగల్పాడు మల్లాపూర్ ఎల్లారెడ్డి పల్లె ఇందల్వాయి తిరుమనపల్లి పలు గ్రామాల్లో తిరుగుతూ ప్యాడి సెంటర్లను పరిశీలించారు ప్రతి కేంద్రంలో రైతులతో నేరుగా మాట్లాడి ధన్యం కొనుగోలు ప్రక్రియ తూకాలు రవాణా నిల్వ తదితరుల అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. కొన్ని గ్రామాల్లో లారీలు సమయానికి రాకపోవడం వల్ల ధాన్యం నీలో ఉండి పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మార్వో దృష్టికి తీసుకొచ్చారు వెంటనే సంబంధిత అధికారులతో పాటు రైస్ మిల్లర్ తో మాట్లాడిన ఎమ్మార్వో బాలయ్య ఆహ్వాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరగా లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు తీసుకోవాలని సూచించారు. రైతుల యోగక్షమేమే ముఖ్యమని లక్ష్యంతో పని చేస్తున్న ఎమ్మార్వో బాలయ్య ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను స్థానిక అధికారులతో సమన్యాయం చేసుకొని పరిష్కరించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామంలో సమస్య ఉన్న వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్న ఏకైక అధికారి ఎమ్మార్వో బాలయ్య అని చెప్పవచ్చు. ధాన్యం వర్షాలకు తడవకుండా ఆలస్యం కాకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మార్వో స్పష్టం చేశారు రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు జిపిఓలు సిబ్బంది పాల్గొన్నారు

## రైతు కష్టాన్ని మిల్లర్ల పాలు చేయనివ్వం:



కమ్మర్‌పల్లిలో ధాన్యం కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే 13 :** బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం కమ్మర్‌పల్లి మండలంలోని కోనసముందర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా కల్లాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి, ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, ధాన్యం సేకరణలో జరుగుతున్న జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసముందర్ కేంద్రంలో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని, ప్రస్తుతం వస్తున్న రెండు లారీలు ఏమాత్రం సరిపోవని, వెంటనే లారీల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. నిజాంబాద్‌లోని భువనేశ్వర్ రైస్ మిల్లు వారు క్వింటాలుకు 43 కిలోల చొప్పున అడుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇది నిబంధనలకు విరుద్ధమని, కేవలం 41.5 కిలోల చొప్పున మాత్రమే ధాన్యం సేకరించాలని అధికారులను ఆదేశించారు. బషీరాబాద్ కేంద్రంలో ఇప్పటివరకు కేవలం 20 శాతం ధాన్యం మాత్రమే లిఫ్ట్ అయిందని, మిగిలిన 80 శాతం ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో కలెక్టర్ గారు ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది రోజుల్లోగా సేకరణ పూర్తి చేయాలని కోరారు. ధాన్యం రవాణాకు ఆటంకం కలగకుండా ఉండటానికి అవసరమైతే మట్టి తరలించే వాహనాలను కూడా ఉపయోగించాలని, ట్రాన్స్‌పోర్టర్ల నిర్లక్ష్యంపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను తరుగు లేకుండా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలని, వర్షాల ముప్పు పొంచి ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన ధాన్యం తరలింపు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## బోధన్ డివిజన్లోని ఎడపల్లి మండలం. పోచారం గ్రామంలో గడ్డివాము కు నిప్పంటించిన దుండగులు..



**ప్రజా జ్యోతి బోధన్. మే. 13..** బోధన్ డివిజన్లోని ఎడపల్లి మండలము పోచారం గ్రామంలో దుండగులు గడ్డివాముకు నిప్పంటించిన ఘటన కలకలం రేపింది గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ గడ్డివాము ఒక్కసారిగా భారీగా మంటలు చిల్లరేగడంతో స్థానిక ప్రజలు భయంతో గురయ్యారు మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు గడ్డివాము దగ్గర్లో నివాస గృహాలు వాహనాలు ఉండడంతో పెద్ద ప్రమాదం సంభవింఛీ ఉందని స్థానిక ప్రజలు అప్రమత్తంగా పెను ప్రమాదం తప్పిందన్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దొంగలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

## జిల్లా వైద్యశాఖ అధికారిని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం తనిఖీలి



**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 13** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోచంపాడును ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని లేబరేటరీ, మందుల నీలువ గదులను, చిన్నపిల్లలకి ఇచ్చే వ్యాక్సిన్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం ద్వారా అందించే సేవల రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. హెచ్ పి వి వ్యాక్సినేషన్ తనిఖీ చేయడం జరిగింది.గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశాల ద్వారా ఎండాకాలంలో సంభవించే వడదెబ్బ గురించి మరియు 14 సంవత్సరాల వయస్సున్న బాలికలకు హెచ్ పి వి వాక్సినేషన్ తీసుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారి డా. మద్దుల రాకేష్ ను ఆదేశించడం జరిగింది.

## అధికార మదంతో అరాచకారం



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 13** బాల్కొండ మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహిద్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కుమారుడిపై పోస్కో కేసు నమోదై 5 రోజులు గడుస్తున్న నిందితుడు బండి భగీరథ్ అరెస్ట్ చేయడం లేదని బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ ఎం. విజయకుమారి...



**ప్రజా జ్యోతి బోధన్ మే 13 :** బోధన్ డివిజన్ రెంజల్ మండలంలోని కందకుర్తి, బోధన్ మండలంలోని కల్దుర్కి, సాలూర మండలంలోని హున్సా గ్రామాలలో సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను మార్క్ ఫెడ్ మేనేజర్ తో కలిసి బోధన్ ఆర్డీఓ విజయకుమారి బుధవారం పరిశీలించారు. కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించి కేంద్రాలకు విచ్చేసిన రైతులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. బోధన్ తహసీల్దార్ విఠల్, ఆర్ఐ గంగాధర్ లు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిన పేదోడి సొంతింటి కల.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్



**నాగిరెడ్డిపేట్,మే13(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నెరవేరుతున్నదని నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు .గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం,వాడి,ధర్మారెడ్డి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న లబ్దిదారురాలు రాజాగల్ల స్వరూప,పచ్చంటి బాలమణి,అయ్యపల్లి స్వప్నలు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ గృహ ప్రవేశంలో శ్రీధర్ గౌడ్ పాల్గొని ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లను అందజేస్తుందని ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపుతాయని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నాగిరెడ్డిపేట్ మండలం జిల్లాలోనే మొదటిస్థానంలో నిలిచిందని,అభివృద్ధి ప్రధాత మన ఎమ్మెల్యే మదన్ మోహన్ అని అన్నారు .మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించకున్నల బ్ధిదారులు నిర్మాణాలు పూర్తిచేసుకొని గృహ ప్రవేశాలు చేస్తుండడంతో వారి కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, గ్రామసర్పంచ్ నీరుడి సంజీవరావు ,యూత్ ప్రెసిడెంట్ శ్రీరాంగౌడ్ ,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,ఆయా గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మాకు పండుగ రోజు.....



-రాజాగల్ల స్వరూప పోచారం

ఇంత కాలం సొంతంగా ఇల్లు లేక మా కుటుంబ సభ్యులం చాలా ఇబ్బందులు పడ్డాం.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇంటి పథకంలో మాకు ఇల్లు మంజూరైంది.ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసి గృహ ప్రవేశం చేశాం.ఎన్నో ఏళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరడంతో మా ఆనందానికి అవధులు లేవు. మాకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు.

# మరదలు తనకు దక్కదని హత్య




**హైదరాబాద్ :** మే 7న సికింద్రాబాద్‌లోని చిలకలగూడలో సంచలనం సృష్టించిన యువకుడు యావన్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇది పక్కా పథకం ప్రకారం జరిగిన 'ప్రీ ప్లాన్డ్ మర్డర్' అని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు. యువతిని పెళ్లి చేసుకోవాలని భావించిన బావ.. ఆమె ప్రేమ వ్యవహారం నచ్చక బీటెక్ విద్యార్థి హత్యకు ప్లాన్ చేశాడు. మరదలు తనకు దక్కదన్న భయంతో ఆమె ప్రియుడు యావన్‌ను ప్లాన్ చేసి యువతి కుటుంబ సభ్యుల సహకారంతో హత్య చేశాడని పోలీసులు తెలిపారు. 5 ప్రత్యేక బృందాలతో ఈ కేసు దర్యాప్తు చేసి మొత్తం 10 మందిని అరెస్ట్ చేయగా, వారిలో ఒకరు మైనర్ బాలుడు ఉన్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. యావన్, అమ్మాయి స్కూల్ రోజుల నుంచి ఫ్రెండ్స్. ఈ క్రమంలో గత రెండేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు గతంలోనే యావన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ యావన్ తమ అమ్మాయి వెంట తిరుగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అమ్మాయి బావ అల్లబోయిన సాయికిరణ్ ఆమెను వివాహం చేసుకోవాలని భావించాడు. కుటుంబసభ్యులు సైతం అందుకు సిద్ధంగానే ఉన్నారు. వారు వినకపోవడంతో, యువతి బావ అల్లబోయిన సాయి కిరణ్ (ఏ1) హత్యకు ప్లాన్ వేశారు. సాయి కిరణ్ చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో అతడిపై గతంలో కేసులు ఉన్నాయి. యువతిని తాను పెళ్లి చేసుకోవాలని భావించిన సాయి కిరణ్, ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారు.

అరెస్టైన నిందితుల వివరాలు

- ఏ1 సాయి కిరణ్ (అమ్మాయి బావ)
- ఏ2 రాజాం పరమేశ్(అమ్మాయి అన్న)
- ఏ3 రాజాం వంశీకృష్ణ
- ఏ4 రాజాం మనీశ్
- ఏ5 శ్రీగిరి రాహుల్
- ఏ6 కుచ్చుల శివనందన్
- ఏ7 రాజాం నరసింహ (అమ్మాయి తండ్రి)
- ఏ8 రాజాం శ్రీశైలం (అమ్మాయి బాబాయ్)
- ఏ9 రాజాం మల్లేశ్ (అమ్మాయి బాబాయి)
- ఏ10 మైనర్ బాలుడు

**5 రోజుల ముందే హత్యకు ప్లాన్..**

యావన్ హత్యకు ఐదు రోజుల ముందే నిందితులందరూ కలిసి రెక్కి నిర్వహించారు. మే 7 అర్ధరాత్రి యావన్‌ను ప్లాన్ ప్రకారం దాడి చేసి హత్య చేశారు. 16, 17 సార్లు కత్తితో పొడవగా తీవ్ర రక్తస్రావంతో అతడు చనిపోయాడు. యావన్ ఓ స్నేహితుడి ఇంటి వద్ద ఉన్నాడని తెలుసుకుని ఈ గ్యాంగ్ అక్కడికి వెళ్లి ఒక్కసారిగా యావన్‌పై కత్తితో దాడి చేయగా అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసులో యువతి బావ, తండ్రి, బాబాయ్‌లు, సోదరుడు, కజిన్ బ్రదర్స్ సహా మొత్తం 9 మంది నిందితులతో పాటు ఒక మైనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుండి ఒక కత్తి, మొబైల్ ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరికి గాంజా పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని డీసీపీ వెల్లడించారు. డ్రగ్స్ టెస్టులో ఏ5 శ్రీగిరి రాహుల్, ఏ6కుచ్చుల శివనందన్‌కు గంజాయి పాజిటివ్ వచ్చినట్లు గుర్తించారు. నిందితుల్లో సగం మంది 21, 22 ఏళ్లలోపే వారే ఉన్నారు. చిన్న వయసులోనే యువకులు హత్య కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని.. దురలవాట్ల కారణంగానే ఇలా ప్రవర్తిస్తున్నారని డీసీపీ రక్షిత కృష్ణమూర్తి పేర్కొన్నారు.

# బండి భగీరథ్ పై పోస్టర్లు.. అరెస్ట్ చేస్తామంటున్న పోలీసులు

**హైదరాబాద్ :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. మైనర్ బాలికపై అత్యాచారం, వేధింపుల వంటి ఆరోపణలతో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. ఈ కేసులో సిట్ అధికారులు విచారణ కూడా జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ విచారణకు హాజరు కావాలంటూ.. నిన్ననే సిట్ అధికారులు బండి భగీరథ్‌కు నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఇవాళ ఇప్పటివరకు విచారణకు హాజరు కాకపోవడం గమనార్హం. మరోవైపు.. ఇవాళ తెల్లవారుజామునే హైదరాబాద్ నగర వ్యాప్తంగా బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు అంటూ పోస్టర్లు కనిపించడం తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్రాంతాలైన జూబ్లీహిల్స్ బస్ స్టాండ్ (జేబీఎస్), సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఖైరతాబాద్ వంటి రద్దీగా ఉండే ప్రదేశాల్లో.. పెద్ద ఎత్తున పోస్టర్లు అంటించారు. ఆ పోస్టర్లపై బండి సంజయ్, బండి భగీరథ్ కలిసి ఉన్న ఫోటోలను ప్రింట్ చేయించారు. ఇక అందులో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు!' అంటూ పైన రాసి ఉంది. ఇక కింద.. 'కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు, పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కనిపించడం లేదు. ఆచూకీ తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి!' అని రాసి ఉంది. తెలుగుతోపాటు ఇంగ్లీష్‌లలో రాసి ఉన్న పోస్టర్లను కూడా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి అంటించినట్లు తెలుస్తోంది. అయితే ఈ పోస్టర్లను బుధవారం రోజున తెల్లవారుజామున జీహెచ్‌ఎంసీ సిబ్బంది కొందరు తొలగించారు. ఈ క్రమంలోనే రోడ్లపై వెళు తున్న పలువురు వాహనదారులు ఆగి.. ఎందుకు తొలగిస్తున్నారంటూ ప్రశ్నించారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలులో కూడా కొంతమంది వ్యక్తులు.. పోస్టర్లు పట్టుకుని.. బండి భగీరథ్ అనే వ్యక్తి కనిపించడం లేదని.. తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రచారం చేశారు. ఇక గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచాడని.. అతడి ఆచూకీ ఇంకా దొరకలేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్.. బండి భగీరథ్ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని మంగళవారం రోజునే నోటీసులు జారీ చేసినప్పటికీ.. అతడు రాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలంటూ.. బండి భగీరథ్ ఇటీవలె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. అయితే ఆ పిటిషన్ గురువారం విచారణకు రానుంది.

**అమ్మాయి మైనర్ కాదా....**

గత కొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా పెను సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో సినిమాను మించిన ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే బాలిక తల్లి బండి భగీరథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మొదట పట్టించుకోలేదని.. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభలో తల్లికుమార్తెలం ఆత్మహత్య చేసుకుంటామని తేల్చి చెప్పడం, సోషల్ మీడియాలో బండి భగీరథ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఆడియోలు వైరల్ కావడం.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శల నేపథ్యంలో.. బండి భగీరథ్‌పై పోక్సో కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై పోలీసులు సరైన సమయంలో చర్యలు తీసుకోలేదంటూ వచ్చిన వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ చేయగా.. సిట్ ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు. అయితే తాజాగా ఈ కేసులో మరో కోణం వెలుగులోకి వచ్చింది. బండి భగీరథ్ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న బాలిక వయసుపై ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో అసలు బాధితురాలు వయసు కీలకంగా మారింది. ఆ బాలికకు 2 వేర్వేరు బర్త్ సర్టిఫికెట్లు ఉన్నట్లు ప్రచారం జరగడం ఈ కేసులో బిగ్ ట్విస్ట్‌గా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్‌లో ఆ బాలిక పుట్టిన తేదీ 2008 ఆగస్ట్ 12వ తేదీ అని ఉంది. అదే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ 2010 ఆగస్ట్ 12వ తేదీ అని ఉండటం ఇప్పుడు ఈ కేసులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధితురాలికి బర్త్ సర్టిఫికెట్లు రెండు వేర్వేరుగా ఉండటంతో ఇప్పుడు ఈ కేసులో గందరగోళం నెలకొంది. ఈ కేసులో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు కూడా బాధితురాలికి సంబంధించిన బర్త్ సర్టిఫికెట్లపై ఫోకస్ పెట్టారు. ఆ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా స్కూల్ సర్టిఫికెట్లలో ఆ బాధితురాలు నమోదు చేసిన పలు పుట్టిన తేదీ వివరాలను కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. అందులో వేర్వేరు పేర్లు, వేర్వేరు పుట్టిన తేదీలు ఉండటంతో ఈ కేసు విచారణ అధికారులకు కొత్త తలనొప్పిగా మారింది. ఇక 2021లో ఆ బాలికపై నమోదైన మైనర్ డ్రైవింగ్ కేసు ఛార్జిషీట్‌లో ఆమె వయస్సు 15 ఏళ్లుగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. బాధితురాలి కుటుంబానికి రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని ప్రచారం జరుగుతున్న వేళ.. వారికి రేషన్ కార్డు మాత్రమే ఉందని సమాచారం. ఈ పోక్సో కేసులో రోజుకో రకమైన విషయాలు, ట్విస్ట్‌లు చోటు చేసుకుంటుండటంతో.. కేసును తేల్చేందుకు సిట్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**అరెస్ట్ చేసి తీరుతాం**

రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు వ్యవహారంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. ఈ కేసులో వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. బండి భగీరథ్‌పై నమోదైన కేసు విచారణలో ఎలాంటి ఆలస్యం జరగడం లేదని తేల్చి చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూ ఉందని వెల్లడించారు. బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బండి భగీరథ్ అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అడ్డుపడుతోందని వస్తున్న విమర్శలను కొట్టిపారేసిన మహేష్ కుమార్ గౌడ్.. అతడు అరెస్ట్ అవకుండా అడ్డుకోవడం ఎవరి వల్లా కాదని పేర్కొన్నారు. ఈ కేసు నుంచి బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదని వెల్లడించారు. ప్రస్తుతం బండి భగీరథ్ పరారీలో ఉన్నట్లు తెలిసిందన్న టీపీసీసీ చీఫ్.. ఈ కొద్ది రోజుల్లోనే అతడు విదేశాలకు పారిపోయాడని మాత్రం తాము అనుకోవడం లేదని తెలిపారు. ఒకవేళ నిజంగానే అతడు వేరే దేశాలకు వెళ్లిపోయినా.. అక్కడి నుంచి మళ్లీ భారత్‌కు రప్పించడం అంత పెద్ద కష్టం కాదని తేల్చి చెప్పారు. ఇక ఈ పోక్సో కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్ అధికారులు.. ఇవాళ విచారణకు రావాలని బండి భగీరథ్‌కు నిన్ననే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను విచారణ జరిపి ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని బండి భగీరథ్‌కు నోటీసులు ఇవ్వగా.. అసలు అతడు హాజరు అవుతాడా లేదా అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ఆంజనేయస్వామిముందు ప్రమాణం చేస్తారా..**

తెలంగాణలో సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో గత కొన్ని రోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో బండి భగీరథ్‌పై ఆరోపణలు చేసిన బాధితులను బెదిరించలేదని హనుమాన్ గుడిలో తడిబట్టలతో బండి సంజయ్ ప్రమాణం చేయాలని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నిజంగా బండి సంజయ్ హనుమాన్ భక్తుడు అయితే.. బండి భగీరథ్‌ను కొడుకును పోలీసులకు అప్పగించాలని సూచించారు. బండి సాయి భగీరథ్ రోజూ ఎక్కడ తిరుగుతున్నాడో బండి సంజయ్‌ను అడగాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ఆదివారం వరకు ఏ దేవుడిని ప్రార్థిస్తామో చెప్పే బండి సంజయ్.. తన కుమారుడు సాయి భగీరథ్ సోమవారం నుంచి ఆదివారం వరకు ఎవరిని కొడుతాడు.. ఎవరిపై అఘాయిత్యానికి పాల్పడుతాడు.. ఏ పబ్లో ఉంటాడు.. ఏ హుక్కా సెంటర్లో గడుపుతాడో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిజంగా హనుమాన్ భక్తుడేనా అని ప్రశ్నించారు. అయితే బండి సంజయ్ కానీ.. అతని కుమారుడు బండి సాయి భగీరథ్ కానీ.. ఏనాడైనా హనుమాన్ మాల ధరించారా.. హనుమాన్ చాలీసా ఎపుడైనా చదివారా అని నిలదీశారు. ఈ క్రమంలోనే ఒక వీడియో రిలీజ్ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. సుదీర్ఘ ట్వీట్ చేశారు. మనమంతా కాలినడకన, భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేస్తుంటే బండి సంజయ్ కొడుకు మాత్రం ఎందుకు బెంజ్ కార్లలో తిరుగుతున్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సీతమ్మ కోసం ఆంజనేయస్వామి లంకను తగలబెట్టి.. సొంత తల్లి కాకపోయినా సీతమ్మనే తల్లిగా భావించి.. జీవితాంతం దేవతగా ప్రార్థించారని గుర్తు చేశారు. పెళ్లి చేసుకోకుండా జీవితాంతం ఒంటరిగా గడిపి, పరాయి స్త్రీని కన్నెత్తి కూడా చూడని ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. కానీ సాయి భగీరథ్ మాత్రం.. మైనర్ అమ్మాయిపై అత్యాచారం చేసి.. ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడని నిలదీశారు. తడిబట్టలతో వచ్చి హనుమాన్ ఆలయంలో.. బాధిత అమ్మాయి తల్లిని బెదిరిం చింది నిజమా, కాదా అని చెప్పమని అడగాలని ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిజమైన హను మాన్ భక్తుడైతే.. ఆయన కుమారుడిని తక్షణమే పోలీసులకు అప్పగించమని నిలదీయండని పేర్కొన్నారు. హిందువుగా గర్విద్దాం.. హిందువుగా జీవిద్దాం.. తప్పు చేసిన హిందువును ప్రశ్నిద్దాం అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.

**బీఆర్ఎస్ నేతలకు ఉత్సాహం ఎందుకు- ఓవైసీ ప్రశ్న**

తెలంగాణలో తీవ్ర దుమారం రేపుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి.. ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. ఈ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారని.. అయితే గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో ఆగని నేపాలీల ఆరాచకాలు

**హైదరాబాద్ :** రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువక ముందే హైదరాబాద్‌లో మరోచోట నేపాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్లు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జవహర్‌నగర్ పోలీసులు ఆ ఇంట్లో హార్డ్ డిస్కులు, సీసీ కెమెరా ఫుటేజీని సేకరించారు. మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) వద్ద కొంతకాలంగా ఓ నేపాలీ జంట నమ్మకంగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి తమ బంధువుల బర్త్ డే వేడుకలు చేసుకుంటామని అడిగితే అందుకు వారు ఒప్పుకున్నారు. కొందరిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు ఆ సిబ్బందితో బర్త్ డే కేక్ కట్ చేపించారు. తరువాత భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేసి, వారిని బెదిరించి కాళ్లు, చేతులు కట్టేశారు. తమను ప్రాణాలతో వదిలేయమని దంపతులు వేడుకోవడంతో, ఇంట్లోని నగలు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. దోపిడీ అనంతరం నిందితులు దంపతులకు మత్తుమందు కలిపిన పదార్థాలను తినిపించి, గదిలో బంధించి బయట తాళాలు వేసి పరారయ్యారు. మత్తు ప్రభావం వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకు వారు స్పృహలోకి రాలేదని తెలుస్తోంది. ఆ తరువాత ప్రొఫెసర్ కిటికీలో నుంచి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు ఎనిమిది మంది ఈ దోపిడీలో పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం అందగా, మల్కాజిగిరి సీపీ సుమతి ఘటనాస్థలిని సందర్శించి దర్యాప్తును వేగవంతం చేశారు. నేపాలీ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో నేపాల్ గ్యాంగ్ లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పనిచేస్తున్న వారిపై ఇంటి యజమానులు నిఘా ఉంచాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీపీ నగర వాసులకు సూచించారు. పని మనుషుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏమైనా అనుమానం ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. అనుమానిత వ్యక్తులను ఇళ్లోకి రానివ్వకూడదని, బంగారం, నగదు లాంటివి జాగ్రత్తగా ఉంచుకోవాలని.. వాటి గురించి పనిమనుషులు, సిబ్బందికి అంతగా తెలియకుండా జాగ్రత్తలు సూచించారు. అంతలోనే మల్కాజిగిరి పరిధిలో నేపాలీ గ్యాంగ్ బర్త్ డే వేడుకలు చేసుకుంటామని యజమానులను నమ్మించి మోసం చేశారు.

## పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బిఎన్ ఎస్ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఐ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఐ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర

**కరీంనగర్ :** ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర పేర్కొన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు, ఒపీ, ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య, చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, డ్రెస్సింగ్ రూమ్,మహిళా, పురుషుల వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయత చూపాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవ ఆడించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా టీకాలు తీసుకునేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని సౌకర్యాలు, వసతులను వినియోగించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది వివరాలు ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన రక్షణ కవచాలు అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకటరెడ్డి,మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమపేరుతో మోసం చేసిన ఎస్సై


**పోలీస్ స్టేషన్ లో కేసు...**


**ఎస్సైని సస్పెండ్ చేసిన అధికారులు**

**హైదరాబాద్ :** ప్రేమ పేరుతో మహిళా కానిస్టుబుల్ ను వంచించిన ఎస్సైని అధికారులు సస్పెండ్ చేసారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న 2018 బ్యాచ్ కి చెందిన ఎస్సీ సురేష్ కుమార్ కు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తున్న లేడీ కానిస్టేబుల్ తో పరిచయం ఏర్పడింది. తరువాత ఇద్దరిమధ్య ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో యువతి సురేష్ కు మరింత దగ్గరైంది. కొన్నాళ్ల తర్వాత పెళ్లి విషయంపై ఒత్తిడి చేసింది. అయితే ఏవో సాకులు చెప్పి సురేష్ తప్పించుకునే ప్రయత్నం చేసాడు. ఈమధ్య పెళ్లి విషయంలో ఇద్దరిమధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఎస్సై సురేష్ తనను మోసం చేయడానికి యత్నిస్తున్నట్లు అనుమానించిన మహిళా కానిస్టేబుల్ గట్టిగా నిలదీసింది. దీంతో ఆమెపై ఎదురుతిరిగిన సురేష్, పెళ్లి చేసుకోవడం కుదరదని తేల్చి చెప్పాడు. యువతి అతనిపై కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సురేష్ ను విచారించడానికి ప్రయత్నించారు. అయితే అతను ఫోన్లు స్విచ్చాఫ్ చేసి పడిపోవడంతో.. బాధిత యువతి ఇచ్చిన ఆధారాలతో అధికారులు అతన్ని సస్పెండ్ చేసారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు ప్రత్యేక సమావేశం

**ఎక్స్ అఫిషియో సభ్యుడిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్ :** హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ అఫిషియో సభ్యుడిగా హాజరైయారు. ఈ సమావేశంలో చైర్మన్ దండి లక్ష్మి,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. కమిషనర్ మల్లికార్జున్ ము న్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఓటింగ్ నిర్వహించారు. జనరల్ కేటగిరీ లో కో ఆప్షన్ సభ్యులుగా పున్న లావణ్య, భూక్యా సరోజన, మైనార్టీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా మహమ్మద్ హసన్ లాల్ ఎన్నిక అయ్యారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజన,మహమ్మద్ హసన్ లు ప్రమాణ స్వీకారం చేయించారు మున్సిపల్ కమిషన్ మల్లికార్జున్. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజ,మహమ్మద్ హసన్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మమాట్లాడుతూ నూతనంగా కొ ఆప్షన్ ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఒకటి ఖాళీగా ఉంది భిన్నాభిప్రాయాలు ఉన్నాయి ఏకాభిప్రాయం కోసం చేస్తున్న కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుల హుస్నాబాద్ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలి. నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోతాం. 20 మంది కౌన్సిలర్ సభ్యులకు ధన్యవాదాలని అన్నారు.

## బిజినెస్

### వారానికి ఐదు రోజుల పని!.. పొదుపు చర్యల్లో భాగంగా మాకు కల్పించండి: బ్యాంకింగ్ సంఘాలు




**న్యూఢిల్లీ :** బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాలు మరోసారి ఐదు రోజుల పనిని మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు. గత కొన్నేండ్లుగా డిమాండ్ చేస్తున్న వారానికి ఐదు రోజుల పనిని కల్పించాలని ఉద్యోగ సంఘాలు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. పొదుపు చర్యల్లో భాగంగా ఇంధన పరిరక్షణ చర్యలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని పేర్కొంటూ.. ఐదు రోజుల పనిదినాలను ప్రవేశపెట్టాలని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్ల కాన్ఫెడరేషన్(ఏఐబీవోసీ) ప్రభుత్వానికి రాసిన లేఖలో పేర్కొంది. బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని విధానాన్ని తక్షణమే అమలు చేయడం అత్యవసరం... ఈ డిమాండ్ కేవలం ఒక సేవా నిబంధనలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు..ఇది ఇంధన పరిరక్షణ, శక్తి ఆదా, పర్యావరణ పరిరక్షణ, కార్యాచరణ సామర్థ్యం, ప్రజా సౌకర్యం వంటి లక్ష్యాలను నేరుగా ముందుకు తీసుకువెళ్లే ఒక ఆచరణాత్మక అమలు చేయదగిన అంశమని పేర్కొంది. శాఖ కార్యకలాపాలు, నగదు నిర్వహణ, కస్టమర్ సేవలు, నిబంధనల పాటింపు, వసూళ్లు, క్షేత్రస్థాయి ఆర్థిక సమ్మిళితం, ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు, ఉద్యోగుల అవసరమని తెలిపారు. ఐదు రోజుల పనిభారంతో లక్షలాది మంది బ్యాంకింగ్ ఉద్యోగుల ప్రయాణ భారాన్ని తగ్గించనున్నదని వెల్లడించింది. దీంతో పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గిపోనుండటంతోపాటు ట్రాఫిక్, విద్యుత్ వినిమయం మరింత తగ్గనున్నదని, వీటితోపాటు మౌలిక నిర్వహణ సదుపాయాల కోసం పెట్టే ఖర్చు తగ్గనున్నదని తెలిపింది.

### కోలుకున్న మార్కెట్లు




**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. వరుసగా నాలుగు రోజులుగా నష్టాల్లో కదలాడిన సూచీలకు మెటల్, ఎనర్జీ, వినిమయ స్టాక్స్‌లకు కొనుగోళ్ల మద్దతుతో సూచీలు తిరిగి కోలుకున్నాయి. రూపాయి రికార్డు స్థాయిలో పతనం చెందడం, విదేశీ పెట్టుబడులు తరలిపోయినప్పటికీ తీవ్ర హెచ్చుతగ్గుదల మధ్య కొనసాగిన సూచీలు చివరకు లాభాల్లోకి వచ్చాయి. వెయ్యి పాయింట్లకు పైగా కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 49.74 పాయింట్లు అందుకొని 74,608.98 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 33.05 పాయింట్లు ఎగబాకి 23,412.60 వద్ద నిలిచింది.

# బంగారం, వెండిపై 15% సుంకం..

**దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని భారీగా పెంచిన కేంద్రం**

**దేశీయ రిటైల్ మార్కెట్‌లో భగ్గుమన్న ధరలు**

**వ్యాపారుల్లో ఆందోళన.. పెరుగనున్న స్మగ్లింగ్ ముప్పు**




**న్యూఢిల్లీ :** బంగారం, వెండి దిగుమతులపై బుధవారం కేంద్ర ప్రభుత్వం భారీగా సుంకం, సెస్సులను పెంచింది. ఏకంగా 6 శాతం నుంచి 15 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని కూడా ప్రకటించింది. పొదుపు మంత్రంలో భాగంగా కనీసం ఏడాదిపాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలంటూ దేశ ప్రజలకు హైదరాబాద్‌లో జరిగిన సభ నుంచి పిలుపునిచ్చిన ప్రధాని మోదీ.. ఢిల్లీకి వెళ్లగానే అందుకు ప్రభుత్వం తరఫున ఏం చేయాలో అది చేసేశారు. ఇప్పటిదాకా విదేశాల నుంచి దేశంలోకి దిగుమతైన బంగారం, వెండిపై 6 శాతం (కనీస కస్టమ్స్ సుంకం 5 శాతం, వ్యవసాయ మౌలికాభివృద్ధి సెస్సు 1 శాతం) సుంకం పడింది. ఇకపై 15 శాతం (కనీస కస్టమ్స్ సుంకం 10 శాతం, వ్యవసాయ మౌలికాభివృద్ధి సెస్సు 5 శాతం) పడుతుంది. దీనికి అదనంగా దిగుమతిదారులు 3 శాతం ఐజీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. ఇలా మొత్తంగా సుంకం, సెస్సు, పన్నుల భారం 18.45 శాతానికి చేరిందిప్పుడు. మునుపు ఇది 9.18 శాతంగానే ఉండటం గమనార్హం. ఇదిలావుంటే ప్లాటినంపైనా దిగుమతి సుంకం పెరిగింది. 6.4 శాతం నుంచి 15.4 శాతానికి చేరింది.

**ఇదీ సంగతి..**

దేశీయ దిగుమతుల్లో ముడి చమురు తర్వాత ఎక్కువగా ఉంటున్నవి బంగారం దిగుమతులే. అయితే అమెరికా-ఇరాన్ యుద్ధంతో తగ్గిన క్రూడాయిల్ సరఫరా, అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ధరలు భారత్‌కు ఇబ్బందికరంగా మారుతున్నాయి. యుద్ధానికి ముందు బ్యారెల్ ముడి చమురు ధర 73 డాలర్లుగా ఉన్నది. ఇప్పుడది 110 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. ఏప్రిల్ 30న 4 ఏండ్ల గరిష్ఠాన్ని తాకుతూ 126 డాలర్లు పలికింది. దేశీయ ఇంధన అవసరాల్లో 87 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి మరి. ఇందులో 46 శాతం యుద్ధం కారణంగా మూతబడిన హోర్ముజ్ జలసంధి ద్వారానే చేరుతున్నాయి. అలాగే 60 శాతం ఎల్పీజీ అవసరాలు దిగుమతులే తీర్చుతున్నాయి. వీటిలో 90 శాతానికిపైగా గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నాయి.

కాగా, ఖరీదెక్కిన క్రూడ్‌తో ఎరువుల కొనుగోళ్లు సైతం భారంగా మారాయి. ఈ తరుణంలో దేశంలోని ఫారెక్స్ రిజర్వులు వేగంగా కరిగిపోతున్నాయి. పెరుగుతున్న ధరలతో ఎక్కువగా చెల్లింపులు చేయాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలోనే బంగారం దిగుమతుల్ని తగ్గించుకుంటే అలా మిగిలిన ఫారెక్స్ రిజర్వులను ఇతర చమురు, చమురేతర దిగుమతులకు వినియోగించుకోవచ్చన్నదే కేంద్ర ప్రభుత్వం భావన. అందుకే ఈ సుంకాల పెంపు అని ప్రభుత్వ పెద్దల మాట. అంతేగాక డాలర్‌తో పోల్చితే ఆల్‌టైమ్ గరిష్ఠాలకు దిగజారుతున్న రూపాయి మారకం విలువకు కూడా దన్ను లభిస్తుందని అంటున్నారు. దిగుమతిదారుల నుంచి డాలర్లకు తగ్గే డిమాండ్ రూపీకి లాభిస్తుందన్నది వారి వాదన.

**దుబాయ్ నుంచి వెల్లువలా..**

దేశంలోకి దిగుమతయ్యే బంగారం, వెండిపై సుంకాలు భారీగా పెరిగిన నేపథ్యంలో దుబాయ్ నుంచి పెద్ద ఎత్తున గోల్డ్, సిల్వర్ రావచ్చని జీటీఆర్ఐ అంచనా వేస్తున్నది. ఆ దేశంతో భారత్‌కున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు కారణం అంటున్నది. ఇతర దేశాలతో పోల్చితే దుబాయ్ నుంచి వచ్చే పసిడి, వెండి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం 1 శాతం సుంకాన్ని తక్కువగా వసూలు చేస్తున్నది. దీంతో ఇప్పుడు 14 శాతమే వర్తించనున్నది. ఈ క్రమంలో అక్కడి నుంచి నగల వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేయవచ్చని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాత్సవ అంచనా వేస్తున్నారు. ఇక వెండిపై 7-8 శాతం సుంకాలే పడవచ్చన్నారు.

ఇదిలావుంటే కరెంట్ ఖాతా లోటు (క్యాడ్)ను అదుపు చేయడానికి బంగారం, వెండి దిగుమతులపై సుంకాలనే పెంచనక్కర్లేదని రిటైల్ జ్యుయెల్లర్స్ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయంతో దేశీయ మార్కెట్.. ముఖ్యంగా చిన్న, మధ్యతరహా సంస్థలు, పరిశ్రమలు కుదేలవుతాయన్న ఆందోళనను వెలిబుచ్చుతున్నారు. దిగుమతి కోటాలను లేదా బంగారం, వెండిపై లైసెన్సింగ్ పరిమితులతో కూడా క్యాడ్‌ను అదుపు చేయవచ్చని చెప్తున్నారు. మరోవైపు స్మగ్లింగ్ పెరిగే వీలుండటంతో ఆ దిశగా రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ అధికారులు నిఘా పెంచుతున్నారు. నౌకాశ్రయాలు, విమానాశ్రయాల్లో మరింత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్తున్నారు.

**ఇండ్లలోని బంగారం బయటకు రావాలి**

దేశంలోని ప్రజల వద్ద పెద్ద ఎత్తున బంగారం ఉండటంతో దాన్ని బయటకు తెస్తే దిగుమతులపై భారాన్ని తగ్గించవచ్చని నగల వ్యాపారులు అంటున్నారు. నిజానికి 2015లో ఈ ఉద్దేశంతోనే మోదీ సర్కార్ పసిడి నగదీకరణ పథకాన్ని తెచ్చింది. అయితే దీనికి తగినంత స్పందన లేకపోవడంతో 2025లో ఆపేసింది. అయినప్పటికీ స్వల్ప కాలపరిమితితో బ్యాంకుల ఇష్టప్రకారం కొనసాగించుకొనే వెసులుబాటును కల్పించింది. ఇక ఈ పథకంలో దాదాపు 39,044 కిలోల బంగారాన్ని ప్రజలు, సంస్థలు, మదుపర్లు ఇతరత్రా మార్గాల ద్వారా సమీకరించినట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. డిజిటల్ గోల్డ్‌ను ప్రోత్సహించేలా గతంలోనే సావరిన్ గోల్డ్ బాండ్ పథకాన్ని కూడా కేంద్రం అమలు చేసిన సంగతి విదితమే. అయితే అధిక ధరల నేపథ్యంలో భారంగా మారడంతో ప్రభుత్వం నిరుడు దీన్ని ఆపేసింది.

**రూ.8,550 పెరిగిన తులం బంగారం**

దిగుమతి సుంకాల పెంపు సెగ.. దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలను గట్టిగానే తాకింది. బుధవారం ఒక్కరోజే ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి రేటు రూ.8,550 ఎగబాకి రూ.1,65,350 (అన్ని పన్నులు సహా)కి చేరింది. కిలో వెండి విలువ రూ.20,500 పుంజుకొని రూ.2,97, 500 (అన్ని పన్నులు సహా)గా నమోదైందని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు స్వల్పంగా తగ్గి 4,700.86 డాలర్లుగా ఉన్నది. వెండి ధర మాత్రం కొద్దిగా పెరిగి 87.45 డాలర్లుగా ట్రేడైంది. కాగా, హైదరాబాద్ విషయానికొస్తే.. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి విలువ ఈ ఒక్కరోజే రూ.7,350 ఎగసి రూ.1,48,500గా ఉన్నది.

ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత భారత్‌లోకే అధికంగా పసిడి దిగుమతులు.

2025-26లో 721.03 టన్నుల దిగుమతి. 2024-25లో 757.09 టన్నులు.

2025-26లో దిగుమతుల విలువ ఆల్‌టైమ్ హైని తాకుతూ 71.98 బిలియన్ డాలర్లు (రూ.6.89 లక్షల కోట్లు).

దేశంలోని నగల పరిశ్రమ ద్వారానే అత్యధికంగా బంగారం దిగుమతులు.

ఆర్బీఐ వద్ద 880.52 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలు.

దేశ ప్రజల దగ్గర దాదాపు 30వేల టన్నుల బంగారం. దీని విలువ సుమారు 5 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ.480 లక్షల కోట్లు)పైనే.

గత ఆర్థిక సంవత్సరం దేశంలోకి 102.5 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి దిగుమతులు. 2024-25తో పోల్చితే 26.7 శాతం ఎక్కువ.

దేశీయ దిగుమతుల్లో 2024-25తో చూస్తే 2025-26లో బంగారం, వెండి దిగుమతుల వాటా 11.8 శాతం నుంచి 14 శాతానికి పెరుగుదల.

అంతర్జాతీయంగా 2024-25లో కిలో బంగారం రేటు 76,617.48 డాలర్లుగా ఉన్నది. 2025-26లో అది 99,825. 38 డాలర్లకు ఎగిసింది.

దేశీయ మార్కెట్‌లో 2024 డిసెంబర్ 31న 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రేటు రూ.78,950గా ఉన్నది. 2025 డిసెంబర్ 31న రూ.1,37,700.

ఈ ఏడాది జనవరి 29న తులం పుత్తడి తొలిసారి రూ.1,83,000గా నమోదైంది. కిలో వెండి విలువ రూ.4,04,500.


## స్పోర్ట్స్

# కోహ్లీ నూరు.. కోల్‌కతా బేజారు

**రాయ్‌పూర్:** డిఫెండింగ్ చాంపియన్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మరోసారి 'టాప్' లేపే ఆటతో దుమ్మురేపింది. బంతితో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లీ (60 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 105 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగిన వేళ.. ఈ సీజన్‌లో ఆ జట్టు ఎనిమిదో విజయంతో పాయింట్ల పట్టికలో మళ్లీ అగ్రస్థానాన్ని దక్కించుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఓడించిన ఆర్‌సీబీ.. ప్లేఆఫ్స్‌కు అడుగుదూరంలో నిలిచింది. కేకేఆర్ నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' కోహ్లీకి అండగా దేవదత్ పడిక్కల్ (27 బంతుల్లో 39, 7 ఫోర్లు) రాణించాడు. తొలుత అంగ్‌క్రిష్ రఘువంశీ (46 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 71 ), రింకూ సింగ్ (29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌తో 49 నాటౌట్) రాణించడంతో కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 192/4 స్కోరు చేసింది. వరుసగా నాలుగు విజయాల తర్వాత కేకేఆర్‌కు ఇది తొలి ఓటమి కాగా ఓవరాల్‌గా ఆరో పరాభవంతో ప్లేఆఫ్స్ అవకాశాలను దాదాపుగా వదులుకుంది.

**కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్**

ఛేదనలో బెథెల్ (15) మరోసారి తేలిగ్గానే వికెట్ సమర్పించుకున్నా గత రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన కోహ్లీ.. ఈసారి రెచ్చిపోయి ఆడాడు. వైభవ్ తొలి ఓవర్లోనే నాలుగు బౌండరీలు బాదిన రన్ మెషీన్.. పడిక్కల్ అండగా చెలరేగి ఆడాడు. 21 పరుగుల వద్ద అతడు ఇచ్చిన క్యాచ్‌ను కవర్స్ వద్ద పావెల్ జారవిడవడంతో ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న కోహ్లీ.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. వరుస బౌండరీలతో పరుగుల వేటకు దిగిన పడిక్కల్ సైతం బ్యాట్ ఝుళిపిస్తూ బౌండరీలతో రెచ్చిపోగా పది ఓవర్లలో బెంగళూరు 101/1తో సాఫీగా లక్ష్యం వైపుగా సాగింది. అదే జోరుతో కోహ్లీ.. 32 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. అయితే రెండో స్పెల్‌లో బంతినందుకున్న కార్తీక్.. పడిక్కల్‌ను ఆఫ్ కట్టర్‌తో బోల్తా కొట్టించి 59 బంతుల్లోనే 92రన్స్ జోడించిన మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. రజత్ పాటీదార్ (11), టిమ్ డేవిడ్ (2) నిరాశపరిచినా కోహ్లీ మాత్రం రెచ్చిపోయి ఆడాడు. అనుకుల్ ఓవర్లో 4, 6తో 90ల్లోకి వచ్చిన అతడు.. అరోరా 19వో ఓవర్లో సింగిల్‌తో మెగా లీగ్‌లోరెండేళ్ల తర్వాత మరో సెంచరీని నమోదుచేశాడు. జితేశ్ (8 నాటౌట్)తో కలిసి లాంఛనాన్ని పూర్తిచేశాడు.



**రఘువంశీ పోరాటం..**

నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్‌లో రఘువంశీ ఆటే హైలైట్. ఓపెనర్లు విఫలమైనా పటిష్టమైన బౌలింగ్ లైనప్ కల్గిన బెంగళూరు బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కున్న అతడు.. మొదట కామెరాన్ గ్రీన్ (24 బంతుల్లో 32), తర్వాత రింకూతో కలిసి కోల్‌కతాను నిలబెట్టాడు. గత మ్యాచ్‌లో సెంచరీతో రెచ్చిపోయిన అలెన్ (18) డఫీ వేసిన రెండో ఓవర్లో 4, 6, 4తో దూకుడు మీదే కనిపించినా ఆ మరుసటి ఓవర్లోనే భువీ బౌలింగ్‌లో కీపర్ జితేశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో ఆ జట్టు తొలి వికెట్ కోల్పోయింది. రహానే (19).. మళ్లీ నిరాశపరచడంతో కేకేఆర్ 5 ఓవర్లలో 49/2గా నిలిచింది. ఈ దశలో రఘువంశీ.. గ్రీన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించాడు. కృనాల్ ఓవర్లో 6, 4తో గేర్ మార్చాలని చూసిన గ్రీన్‌ను రసిఖ్ 13వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయడంతో 68 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. డఫ్ఫీ బౌలింగ్‌లో సింగిల్‌తో ఈ సీజన్‌లో నాలుగో అర్ధశతకం సాధించిన రఘువంశీకి రింకూ జతకలవడంతో కేకేఆర్ ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా రాబట్టి మంచి స్కోరు చేసింది.

14,000 టీ20ల్లో కోహ్లీ 14వేల రన్స్ పూర్తి చేసుకున్నాడు. వేగంగా (409 ఇన్నింగ్స్) ఈ ఘనత సాధించిన తొలి ప్లేయర్‌గా నిలిచాడు.9

9 ఐపీఎల్‌లో కోహ్లీకి ఇది అత్యధికంగా తొమ్మిదో సెంచరీ. బట్లర్ 7 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు.

**సంక్షిప్త స్కోర్లు**


కోల్‌కతా: 20 ఓవర్లకు 192/4 (రఘువంశీ 71, రింకూ 49లి, భువనేశ్వర్ 1/34, హేజిల్‌వుడ్ 1/35);

బెంగళూరు: 19.1 ఓవర్లకు 194/4 (కోహ్లీ 105లి, పడిక్కల్ 39, త్యాగి 3/32)

### విదేశీ కోచ్‌లే కావాలా.. మేం పనికిరామా?

**హాకీ ఇండియాపై శ్రీజేష్ ధ్వజం**

**జూనియర్ జట్టు కోచ్‌గా తనను తప్పించడంపై అసంతృప్తి**



**న్యూఢిల్లీ:** భారత హాకీ దిగ్గజం, మాజీ గోల్ కీపర్ పీఆర్ శ్రీజేష్ హాకీ ఇండియా (హెచ్ఐ)తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. భారత జూనియర్ జట్టు కోచ్‌గా అద్భుత ఫలితాలు సాధించిన తనను పక్కన పెట్టిన హెచ్ఐ విదేశీ కోచ్ వైపు మొగ్గు చూపుతోందని ఆరోపించాడు. ఆటగాడిగా దేశానికి రెండు ఒలింపిక్ కాంస్య పతకాలు అందించిన శ్రీజేష్ జూనియర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టును విజయపథంలో నడిపాడు. జూనియర్ వరల్డ్ కప్‌లో కాంస్యం సహా శ్రీజేష్ పర్యవేక్షణలో జట్టు ఆడిన ప్రతి టోర్నీలోనూ పోడియంపైకి రావడం విశేషం. అయితే, గత డిసెంబర్‌తో ముగిసిన శ్రీజేష్ కాంట్రాక్టును రెన్యువల్ చేయని హెచ్ఐ భారత సీనియర్ జట్టు హెడ్ కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ సూచన మేరకు జూనియర్ జట్టుకు కూడా విదేశీ కోచ్ ఉండాలని భావిస్తోంది. ఫ్రాన్స్‌కు చెందిన ఐమెరిక్ బెర్మాంగోను నియమించేందుకు కసరత్తు చేస్తోంది. దీనిపై శ్రీజేష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'జట్టు ప్రదర్శన బాలేనప్పుడు కోచ్‌ను మారుస్తారు. కానీ, వరల్డ్ కప్ పతకం అందించినా విదేశీ కోచ్ కోసం నన్ను తప్పించడం ఎంతవరకు సమంజసం? సీనియర్, జూనియర్ కోచ్‌ల మధ్య సమన్వయం కోసం విదేశీ కోచ్ కావాలని చెబుతున్నారు. ఒక భారత కోచ్‌తో ఫుల్టన్ ఎందుకు సమన్వయం చేసుకోలేడు?' అని శ్రీజేష్ ప్రశ్నల వర్షం కురిపించాడు. హాకీ ఇండియా ప్రెసిడెంట్ దిలీప్ టిర్కీ మినహా ఫెడరేషన్‌లోని అధికారులంతా స్వదేశీ కోచ్‌నే కోరుకుంటున్నారని తెలిపాడు. ఇక, మార్చి 7న కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో జరిగిన సమావేశాన్ని శ్రీజేష్ గుర్తు చేసుకున్నాడు. '2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును నడిపించేందుకు నాలాంటి కోచ్‌లు కావాలని మంత్రి చెప్పారు. కానీ హాకీ ఇండియా మాత్రం విదేశీయులనే నమ్ముకుంటోంది' అని ఆవేదన వ్యక్తం చేశాడు. తన కంటే రాబోయే విదేశీ కోచ్ ఏ విధంగా మెరుగో నిరూపించాలని శ్రీజేష్ డిమాండ్ చేశాడు.



## శర్వానంద్--శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. హీరోయిన్‌గా మానస!

శర్వానంద్ వరుస విజయాలతో దూసుకుపోతూ ఇప్పుడు కామెడీ కింగ్ శ్రీను వైట్లతో కొత్త ప్రాజెక్ట్‌ను ఖరారు చేశారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ సినిమా వినోదానికి సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ జోడించబోతున్నట్లు సమాచారం. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అనిల్ సుంకర నిర్మాణంలో జులై 2026 నుంచి షూటింగ్ ప్రారంభమై వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన నటించబోయే హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డే, మమితా బైజు వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినా తాజా సమాచారం ప్రకారం 'మిస్ ఇండియా' రన్నరప్ మానస వారణాసి ఎంపికైనట్లు టాలీవుడ్ టాక్. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో తన నటనతో మానస మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాంతో మానస, శర్వాతో జోడీ కట్టడం ఫ్రెష్ ఫీల్‌ను తెస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశలో ఉంది. త్వరలోనే హీరోయిన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి పీరియడ్ డ్రామా 'భోగి' షూటింగ్‌లో శర్వానంద్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

## వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!




టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ఊూ23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఊూ23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ ణూ41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.



## ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్

జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



## సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



## ఉదయ్ కిరణ్ హీరోయిన్ మూవీ.. రిలీజ్ ఎప్పుడంటే?

నాజర్, అంజలి ప్రధాన పాత్రల్లో వస్తోన్న ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ముసలోడికి దసరా పండుగ. ఈ సినిమాకు మనోహర్ దర్శకత్వం వహించారు. రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత రమణ వాళ్లె నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా మే 15న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత రమణ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాలో అనిత (నువ్వు నేను ఫేం), కోవై సరళ, శరణ్య, సత్య కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి డి. ఇమాన్ సంగీతమందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967